

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన రవిగుప్తా బుధవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏసీబీ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న రవిగుప్తా.. ఈనెల 3న డీజీపీగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.



డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన రవిగుప్తా తొలిసారిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, సమావేశమయ్యారు.



మొయినాబాద్‌లోని గురుకుల పాఠశాలలో బుధవారం జరిగిన 'గురుకుల్ ఒలింపిక్స్' ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మాజీ వాలీ బాల్ ప్లేయర్ కిరణ్‌రెడ్డి. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 24 పాఠశాలల నుంచి ఏడువేల మందికి పైగా విద్యార్థులు పోటీ పడుతున్నారు.

## విద్యార్థిని కిడ్నాప్.. లైంగిక దాడి

వెంగళరావునగర్, డిసెంబర్ 6 : విద్యార్థినిని కిడ్నాప్ చేసిన ముగ్గురు కీచకులు రాక్షసత్వానికి ఒడిగట్టారు. ఈ దారుణం సనత్‌నగర్ పరిధిలో జరిగింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మోతీనగర్ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలిక తమ కుటుంబంతో కలిసి ఉంటున్నది. ఎస్ఆర్‌నగర్‌లోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నది. బాలిక అక్క గత ఫిబ్రవరిలో సాయి అనే వ్యక్తితో ప్రేమ వివాహం చేసుకుని.. ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి బాలికపై సాయి స్నేహితుడు కన్నేశాడు. గత నెల 25వ తేదీ ఉదయం ఆ బాలిక ఇంటి నుంచి పాల ప్యాకెట్ కోసం కిరాణా దుకాణం వెళ్లింది. ఆ సమయంలో తన బావ మిత్రుడైన ఆ యువకుడు చూసి.. వెంటనే ఈల వేశాడు. అప్పటికే అక్కడ నిలిపి ఉంచిన కారులో బాలికను కిడ్నాప్ చేసి.. బొబ్బుగూడ సమీపంలోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ కారును ఆపి.. బాలికపై బావ మిత్రుడైన ఆ కామాంధుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలికకు రక్తస్రావమైనప్పటికీ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఎవరికైనా ఈ విషయం చెబితే.. మీ అక్కను చంపేస్తామని బాలికను బెదిరించారు. బాధితురాలు జరిగిన ఘోరాన్ని తండ్రితో చెప్పలేకపోయింది. తల్లి గుంటూరుకు వెళ్లింది. తండ్రితో కలిసి అక్కడికి వెళ్లిన బాలిక.. జరిగిన ఘోరాన్ని తల్లితో చెప్పింది. తల్లితో కలిసి ఆ బాలిక ఈ నెల 5వ తేదీన మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు నేరం జరిగిన ప్రదేశం సనత్‌నగర్ పీఎస్ పరిధిలోకి రావడంతో కేసును అక్కడికి బదిలీ చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## నమ్మించి..నట్టేట ముంచేసి

**లక్షలు పోగొట్టుకున్న బాధితులు**

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 6: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట రూ. లక్షలు వసూలు చేసిన ఓ మోసగాడు పారిపోయాడు. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాకు చెందిన మలిశెట్టి గోపీచంద్(28) హైదరాబాద్ ఆల్విన్‌కాలనీలో ఉంటున్నాడు. అదేకాలనీలో నివాసముంటున్న దూరపు బంధువు కిశోర్‌తో తనకు ఉద్యోగం వచ్చిందని నమ్మబలికాడు. జాబ్‌లో చేరేందుకు డబ్బులు కావాలని రూ.50 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఆ తరువాత తమ కంపెనీలో డబ్బులు కడితే భారీ వేతనంతో జాబ్ ఇప్పిస్తానని చెప్పాడు. ఉద్యోగం వేటలో ఎవరైనా ఉంటే తనను సంప్రదించాలని సూచించాడు. ఆ తర్వాత సుమారు 15 మంది నుంచి రూ.లక్ష నుంచి నాలుగు లక్షల వరకు దాదాపు రూ.30 లక్షలు వసూలు చేశాడు. వారందరికీ ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహించడంతోపాటు అపాయింట్‌మెంట్ లెటర్స్ కూడా ఇచ్చాడు. ఉద్యోగంలో చేరేందుకు అతడు చెప్పినట్టు సోమాజిగూడలోని క్వాంట్ క్లౌడ్ కంపెనీకి వెళ్లి విచారించగా.. అది మూసివేసినట్టు తేలింది. డబ్బులిచ్చిన కొందరు గోపీచంద్‌ను నిలదీయగా.. హెచ్ఆర్ ఉద్యోగులు మోసం చేశారని.. మీ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పాడు. ఇటీవల బాధితులు డబ్బు కోసం ఫోన్‌చేయగా.. స్పందించలేదు. బాధితులు ఆరా తీయగా.. అతడు పరారైనట్టు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

### రీల్స్ చూసి.. లింక్ క్లిక్ చేస్తే..

సిటీబ్యూరో: హస్తినాపురానికి చెందిన బాధితురాలు తన సెల్‌ఫోన్‌లో ఇంటర్‌నెట్ బ్రౌసింగ్ చేస్తూ.. ఇన్‌స్టాగ్రామ్‌లో వివిధ రకాల పోస్టులు, రీల్స్ చూస్తున్నది. ఇంతలో ఒక రీల్స్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేయడం వల్ల ప్రతి రోజు రూ. 6 వేల నుంచి రూ. 12 వేలు సంపాదించవచ్చంటూ ఉంది. వివరాల కోసం.. ఈ రీల్ క్లిక్ చేస్తే మరింత సమాచారం మీకు అందిస్తామంటూ నేరగాళ్లు నమ్మించారు. బాధితురాలు వాళ్లు చెప్పినట్లే ఆ రీల్‌ను క్లిక్ చేసింది. వెంటనే అది వాట్సాప్ నంబర్‌కు రీరూట్ అయ్యింది. వాట్సాప్‌లో.. గాయిత్రి నాయర్ పేరుతో ఒక చాట్ చేసింది. వెబ్‌సైట్‌లో పేరు, వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ సూచించింది. బాధితురాలు రూ. 300, రూ. 500 పెట్టుబడి పెట్టడంతో.. రూ. 88, రూ. 800 లాభాలు వచ్చాయి. సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు దఫ దఫాలుగా రూ. 3,64,777 పెట్టుబడిగా పెట్టింది. ఆ నగదును నేరగాళ్లు లాగేశారు. ఇదంతా మోసమని గ్రహించిన బాధితురాలు రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## అయోధ్యలో మందిర ప్రతిష్ఠ కోసం.. పవిత్ర అక్షింతలు



శ్రీరాముడి పూజిత అక్షింతలు తీసుకున్న తెలంగాణ ప్రాంత భక్తులు

కాచిగూడ, డిసెంబర్ 6: శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీన అయోధ్యలో నిర్వహించనున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను హిందువులంతా దీపావళి పండుగలా జరుపుకోవాలని స్వామిజీలు జయరాం స్వామి, వెంకటేశ్వరా చార్యుల స్వామి, ఆత్మానంద స్వామి, యోగేశ్ ప్రభుస్వామి తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులకు కాచిగూడ శ్యామ్ బాబా మందిర్‌లో బుధవారం శ్రీరాముడి పూజిత అక్షింతలు స్వామిజీలు పంపిణీ చేశారు. వీరందరూ జనవరి 22న ఆ అంక్షితలను అయోధ్య మందిరానికి తీసుకెళ్తారు. ఈ కార్యక్రమంలో రామరాజు, రమేశ్, సురేందర్‌రెడ్డి, పండరినాథ్,ఆదిరెడ్డి, భరత్‌వంశీ, జగదీశ్వర్, వెంకట్‌రెడ్డి, లక్ష్మి, శేఖర్‌జీ, శశిధర్, శివరాములు, భానుప్రకాశ్, వాణి, సక్కుబాయి, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## నమ్మబలికి..

సిటీబ్యూరో, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): యూట్యూబ్ సబ్‌స్క్రైబ్ చేసే పార్ట్‌టైం ఉద్యోగం చేస్తే రోజు వారీగా రూ. 3 వేల నుంచి రూ. 7 వేల వరకు సంపాదించవచ్చంటూ నమ్మించి.. ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మేనేజర్ వద్ద నుంచి రూ. 9.71 లక్షలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. మౌలాలికి చెందిన బాధితుడికి వాట్సాప్‌లో పార్ట్‌టైమ్ జాబ్ పేరిట ఓ మెసేజ్ వచ్చింది. అందులో యూట్యూబ్ చానల్స్ సబ్‌స్క్రైబ్ చేయించాలని, దీంతో ప్రతి రోజు రూ. 3 వేల నుంచి రూ. 7 వేల వరకు సంపాదించవచ్చంటూ సూచించారు. ఇందుకు మీరు టెలిగ్రామ్‌లోకి వస్తే మరిన్ని వివరాలు అందిస్తామంటూ ఒక లింక్ పంపించారు. ఆ లింక్ క్లిక్ చేయగానే.. రెండు యూట్యూబ్ చానల్స్‌లో సబ్‌స్క్రైబ్ చేయించారు. ఆ వెంటనే వీరు రూ. 300 ఆదాయం వచ్చిందంటూ బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేశారు. ఆ తరువాత మీరు బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెడితే 30 నుంచి 50 శాతం కమీషన్ వస్తుందంటూ నమ్మించారు. టెలిగ్రామ్‌లో ఇదే విషయంపై చాలా మంది చర్చించుకుంటూ.. వచ్చిన లాభాల గూర్చి మాట్లాడుతున్నారు. దీంతో బాధితుడు సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు మొదటి రూ. 1500, ఆ తరువాత రూ. 5 వేలు పెట్టుబడి పెట్టడంతో రూ. 2 వేలు, 6,500 లాభంగా వచ్చింది. దీంతో సైబర్ నేరగాళ్లు చెప్పినట్లు చేస్తూ రూ. 9.84 లక్షలు (27 దఫాలు) పెట్టుబడిగా పెట్టారు. రూ.13 వేలు లాభం వచ్చిందంటూ సైబర్‌నేరగాళ్లు బాధితుడి ఖాతాలోకి పంపించారు. ఆ తరువాత లాభాలు ఇస్తున్నామంటూ నమ్మిస్తూ, మరింత పెట్టుబడి పెడితే వస్తాయంటూ షరతులు విధించారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సినీ నటుడు జగదీశ్ అరెస్టు

**కోర్టులో హాజరుపర్చిన పోలీసులు**



ఖైరతాబాద్, డిసెంబర్ 6 : జూనియర్ ఆర్టిస్టు ఫొటోలను రహస్యంగా తీసి.. బ్లాక్ మెయిల్‌కు పాల్పడి.. ఆమె ఆత్మహత్యకు కారకుడయ్యాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ సినీ నటుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై యాసిన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడకు చెందిన శ్రేష్ఠ తన భర్తతో విడాకులు తీసుకుంది. హైదరాబాద్‌కు వచ్చి సంగీత్‌నగర్‌లో ఓ అద్దె గదిలో నివాసముంటూ జూనియర్ ఆర్టిస్టుగా జీవనం సాగిస్తున్నది. ఒకే రంగం కావడంతో.. పుష్ప చిత్రంలో అల్లు అర్జున్ పక్కన సహాయ నటుడిగా పనిచేసిన కేశవ పాత్రధారి జగదీశ్ ప్రతాప్ బండారితో ఆమెకు పరిచయం ఏర్పడింది. కొంత కాలం వీరు కలిసి ఉన్నారు. ఆ తర్వాత విడిపోయారు. కొద్ది రోజులకే ఆమెకు మరో వ్యక్తి పరిచయమయ్యాడు. అయితే, గత నెల 27న సదరు జూనియర్ ఆర్టిస్టు ఆ వ్యక్తితో ఉండగా జగదీశ్ ఫొటోలు తీశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడుతానంటూ ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. అతడి వేధింపులతో గత నెల 29న ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. లోతుగా దర్యాప్తు చేయడంతో నటుడు జగదీశ్ ప్రతాప్ బండారి ఆమె ఆత్మహత్యకు కారకుడని తేల్చారు. బుధవారం అతడిని అరెస్టు చేసి విచారించగా, తప్పు ఒప్పుకున్నాడు. దీంతో జగదీశ్‌పై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు.


### హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్.

NIT No. 24/EE-7(4B)/CRZ/GHMC/2023-24 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నిర్వహణ పనులు

**పని పేరు:** క్ర.సం. 1 నుండి 9. **అంచనా వ్యయం (రూ. లక్షలలో): రూ. 62.00 లక్షలు. బిడ్ల స్వీకరణ కొరకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 07-12-2023న మ॥ 02.00 గం. బిడ్ల స్వీకరణకు చివరి తేది: 08-12-2023న మ॥ 02.00 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.:** శ్రీ G. ఏకాంబరం EE (FAC), సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మస్థతి గ్రౌండ్, దరబ్ జంగ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్. **ఫోన్ నెం. 7673951166.** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **www.tender.telangana.gov.in**లో చూడవచ్చును.

సం/- **ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.**

DIPR RO.No. 8460-PP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023



यूनियन बैंक ऑफ इंडिया | यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम (భారత ప్రభుత్వరంగ సంస్థ)

**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్**
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్ - 500095.
టెలిఫోన్ నం. 8008705345, 9982011143.
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank

### మెగా ఇ-వేలం
### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం కూడా దిగువ తెలియజేయబడినవి.

**ఇ-వేలం తేది మరియు సమయం: 29-12-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

**రుణగ్రహీత: M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్, గ్యారంటార్లు: 1) శ్రీమతి పోచిమరెడ్డి అరుణ కుమారి, భర్త శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 2) శ్రీ నర్రావుల గంగిరెడ్డి, తండ్రి గంగిరెడ్డి, 3) శ్రీమతి నవ్య తేజ రాజంరెడ్డి భర్త శ్రీ పి. నరేన్ రామానుజుల రెడ్డి, 4) శ్రీ వెన్నపూస రాంరెడ్డి తండ్రి గంగిరెడ్డి, 5) శ్రీ పి. నరేన్ రామాంజుల రెడ్డి తండ్రి శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 6) శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తండ్రి శ్రీ పి. రామానుజుల రెడ్డి, 7) శ్రీమతి పి. పద్మావతి భర్త శ్రీ పి. చంద్ర ప్రతాప్ రెడ్డి. బకాయి మొత్తం: 30-09-2023 నాటికి రూ. 50,38,47,801.80 (యాభై కోట్ల ముప్పై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు. **(22-05-2019 తేదీ గల డిమాండ్ నోటీసు ప్రకారం 22-05-2019 నాటికి బకాయి మొత్తం: రూ. 32,00,26,506.18పై. (ముప్పై రెండు కోట్ల ఇరవై ఆరు వేల ఐదు వందల ఆరు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు)

**ఆస్తి వివరణ: ఆస్తి నం.1:** A) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, అంకిరెడ్డిపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 146 (ఎ.2.00గుం.), 147 (ఎ.2.00గుం.) మరియు 148 (ఎ.1.05గుం.)లో ఎ. 5.05 గుంటల విస్తీర్ణపు భూమి మరియు ఫ్యాక్టరీ భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నం. 147లో మీనా మెటల్స్ భూమి, **దక్షిణం:** సర్వే నం. 152 & 153లో భూమి, **తూర్పు:** సర్వే నం. 147 & 148/1లో విక్రయదారు భూమి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు.
B) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, అంకిరెడ్డిపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 146, 147 మరియు 148లో ఉంచిన హరిత ఫెర్టిలైజర్స్‌కు చెందిన ప్లాంట్ మరియు మెషినరీ, ఎలక్ట్రిసిటీ బిల్ బకాయి: రూ. 9,03,278/-

GPS కోఆర్డినేట్స్: **17.548307 78.692113 స్వాధీనతా రకం: భౌతిక స్వాధీనత,** MSTC **ఆస్తి ID: UBINHYDSAM5206**

**రిజర్వు ధర: రూ. 7,72,02,000/-; బయానా: రూ. 77,20,200/-; బిడ్ పెంపుదల మొత్తం: రూ. 8,00,000/-**

**స్థిరాస్తి వివరణ: ఆస్తి నం.2:** i) నల్గొండ జిల్లా- 508355, దామరచర్ల గ్రామం వద్ద గల **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు (ఆస్తి యజమాని) చెందిన ఫ్యాక్టరీ భూమి మరియు భవనం.
**ఎ)** సర్వే నం. 750 లోని ఎ. 0.30 గుంటల విస్తీర్ణంగల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** చదలవాడ హన్మంత్‌రావుకు చెందిన భూమి, **దక్షిణం:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **తూర్పు:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** సర్వే నం. 761 లోని భూమి.
**బి)** సర్వే నం. 737,739, 741, 742, 743 మరియు 744లోని ఎ. 14-1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** భూరెడ్డి సైదిరెడ్డి సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 745, 744 & 746 మరియు మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 738లోని 40'రోడ్, **దక్షిణం:** వజీరాబాద్ శివారు, ఇండియా సిమెంట్స్ భూమి మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742, **తూర్పు:** సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 737, సిహెచ్. వెంకట రమణారెడ్డి యొక్క సర్వే నం. 739 మరియు కె. సదాశివయ్య యొక్క సర్వే నం. 740, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 752, 754, భూరెడ్డి సైదిరెడ్డి సర్వే నం. 746 మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742.
**సి)** సర్వే నం. 757, 750, 754, 753, 752, 751 మరియు 745లోని ఎ. 11-30 1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నం. 761 (ప్రభుత్వ భూమి), చదలపాక హనుమంత్‌రావు యొక్క సర్వే నం. 750 మరియు అనిపిరెడ్డి కనికిరెడ్డి యొక్క సర్వే నం. 751, 745. **దక్షిణం:** మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 757 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **తూర్పు:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 743, 744 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 754, 753.
**డి)** సర్వే నం. 756, 757, 754, 753, 752, 744, 742, 739 మరియు 737లోని ఎ. 12-17 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వేనం. 757& 750లోని జి. సాంబయ్య భూమి, **దక్షిణం:** వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్ మరియు సైదిరెడ్డికి చెందిన భూమి, **తూర్పు:** సర్వే నం. 753, 754లో మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** 30 అడుగుల రోడ్డు (రోడ్డు రైల్వే స్టేషన్ నుండి దామరచర్ల నుండి విష్ణుపురంకు వెళుతుంది)
ii) **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు చెందిన నల్గొండ- 508 355, దామరచర్ల గ్రామం & మండలం వద్ద గల సర్వే నం. 756, 757, 754 & 753 లోని ప్లాంట్ & మెషినరీ ఎలక్ట్రిసిటీ బిల్ రూ. 11,16,942.00/-

GPS కోఆర్డినేట్స్: **16.71445 79.63935 స్వాధీనతా రకం: నిర్మాణాత్మక స్వాధీనత,** MSTC **ఆస్తి ID: UBINHYDSAM5206A**

**రిజర్వు ధర: రూ. 11,05,79,400/-; బయానా: రూ.1,10,58,000/-; బిడ్ పెంపుదల మొత్తం: రూ. 12,00,000/-**

**బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయం వరకు**
**రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు దిగువ సైట్స్ దర్శించండి. రిజిస్ట్రేషన్ సంబంధిత విచారణల కొరకు ibapiop@mstcecommerce. comకు ఇమెయిల్ చేయవలెను.**

బయానా చెల్లింపు/వాపసు సంబంధిత విచారణల కొరకు **ibapifin@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https://www. mstcecommerce. com/auctionhome /ibapi/index.jsp".** మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

**ఇ-వేలం తేది మరియు సమయం: 29-12-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

**తేది: 04-12-2023,**
**ప్రదేశం: హైదరాబాద్.**

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
SAM శాఖ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా